శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 210 | బుధవారం 16 | జులై 2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, WARANGAL,HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY

రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్న వారికి

శెనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.

97051 46268 77805 51339 98491 98098

నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

* జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్
* బనకచర్లపై ఏపీ ప్రభుత్వం పట్టు
* తెలంగాణ లేఖతో సమస్య జటిలం

న్యూఢిల్లీ/హైదరాబాద్,జూలై15 :

ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా

మిగతా 2వ పేజీలో..

బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

శెనార్తి మీడియా, హైదరాబాద్ :

ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కి చెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత

మిగతా 2వ పేజీలో..

ఎంపీగా ఉన్నంత కాలం ఏటా సైకిళ్ల పంపిణీ

త్వరలో మోదీ కిట్లు అందజేత

నా చిన్నప్పుడు సొంత సైకిల్ కూడా లేదు..

ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆగిపోవద్దు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే పోటీ పరీక్షల్లో రాణిస్తున్నారు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సిరిసిల్లలో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

శెనార్తి మీడియా, వేములవాడ(సిరిసిల్ల):

తాను పేద కుటుంబం నుంచి వచ్చినవాడినని, సొంత సైకిల్ కూడా లేని స్థితిలో విద్యాభ్యాసం కొనసాగించానని బండి సంజయ్ కుమార్ చెప్పారు. టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందజేయడం ద్వారా విద్యార్థులకు ఉన్న సమస్యలు తగ్గించాలన్నదే ఉద్దేశమని తెలిపారు. ఎంపీగా ఉన్నంతకాలం ప్రతి సంవత్సరం సైకిళ్ల పంపిణీ కొనసాగిస్తానని, అదనంగా మోదీ కిట్స్ పేరుతో బ్యాగు,

మిగతా 2వ పేజీలో..

తెలంగాణకు అన్యాయం జరగదు

2

బీసీల్లో ముస్లింలకు చోటు తగదు

హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

మార్నింగ్ వాక్ చేస్తున్న సీపీఐ నేతపై కాల్పులు

కాల్పుల్లో చందునాయక్ అక్కడికక్కడే మృతి

పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

2

కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం

ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా

3

నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

ఫార్మసీ, లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక

మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి

నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి

2

స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు

* గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా

శెనార్తి మీడియా, హైదరాబాద్ :

తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్ ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు

మిగతా 2వ పేజీలో..

భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

2

బీసీ రిజర్వేషన్లతో దిక్కుతోచని బీఆర్ఎస్

2

స్థానిక ఎన్నికల్లో వారికి భంగపాటు తప్పదు

బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ షబ్బీర్ అలీ

కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

3

విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీ ధరరావు అరెస్ట్

ఏసీబీ సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తింపు

స్థానిక ఎన్నికలకు అధికారులు సిద్ధం

ఖాళీరైన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు

రిజర్వేషన్ల ప్రకటనతో రానున్న కదలిక

3

రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు

డిప్యూటీ సీఎం భట్టికి బీజేపీ అధ్యక్షుడు లీగల్ నోటీసులు

2

హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

* మార్నింగ్ వాక్ చేస్తున్న సీపీఐ నేతపై కాల్పులు
* కాల్పుల్లో చందునాయక్ అక్కడికక్కడే మృతి
* పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,జూలై15 :

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడిరచి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండిరచారు.

రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు

* డిప్యూటీ సీఎం భట్టికి బీజేపీ అధ్యక్షుడు లీగల్ నోటీసులు

హైదరాబాద్,జూలై15 :

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు షాక్ ఇచ్చారు. రోహిత్ వేముల ఆత్మహత్మపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఢల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీల స్థితిగతులపై మాట్లాడుతూ.. హెచ్‌సీయూ లో విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ.. రోహిత్ వేముల హత్యకు కారకులైనవారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామకం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా మంగలశారం బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42%రిజర్వేషన్లు

మొదటి పేజీ తరువాయి

ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

ఎంపీగా ఉన్నంత కాలం ఏటా సైకిళ్ల పంపిణీ

మొదటి పేజీ తరువాయి

వాటర్ బాటిల్, పెన్నులు, పెన్సిళ్లు, నోట్ బుక్స్ అందజేస్తానని వెల్లడించారు. సిరిసిల్ల కేంద్రంలో, తంగళ్లపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుతున్న విద్యార్థులకు తన చేతుల మీదుగా సైకిళ్లను అందజేశారు. సైకిళ్లను అందుకున్న విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. జై సంజయ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, సైకిల్ విద్యార్థుల తొలి ఆస్తి అని, అది వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని తెలిపారు. టెన్త్ చదివే విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఉండటంతో రవాణా సౌకర్యం కోసం సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ సైకిళ్లు క్వాలిటీ లేని బతుకమ్మ చీరల్లా కాకుండా, బ్రాండెడ్ సైకిళ్లని పేర్కొన్నారు. తన చిన్నతనంలో సైకిల్ కోసం ఎంత కష్టపడ్డాడో వివరించారు. గంటకు 15 పైసల చొప్పున కిరాయికి తీసుకుని సైకిల్ తొక్కేవాడినని గుర్తు చేశారు. అదే బాధను ఈ తరం విద్యార్థులు అనుభవించకూడదన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. అంబేద్కర్ జీవితం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేశ్ స్ఫూర్తిదాయకమైన జీవనయాత్రలను ప్రస్తావిస్తూ, కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యం అయినా సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే సివిల్స్, ఇతర పరీక్షల్లో ముందుంటారని, ప్రైవేట్ పాఠశాలలు ర్యాంకులు కొనుగోలు చేస్తున్న వాస్తవాన్ని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఇప్పటికే రూ.8 లక్షల కోట్లకుపైగా నిధులు కేటాయించిందని చెప్పారు. నవోదయ, ఏకలవ్య, సైకిల్ స్కూళ్ల ఏర్పాటుతో విద్యా స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సైకిల్ విద్యార్థులకు ఇష్టమైన మొదటి ఆస్తి అని, బండి సంజయ్ చేస్తున్న ఈ ప్రయత్నాన్ని అభినందిస్తున్నట్లు ఎమ్మెల్సీ అంజిరెడ్డి చెప్పారు. టెన్త్ తర్వాత ఏం చేయాలనే అవగాహన కల్పించేందుకు ప్రత్యేక బుక్‌లెట్ అందజేస్తామని తెలిపారు. సైకిళ్ల పంపిణీ వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, ఇప్పటికే సిరిసిల్ల జిల్లాలో 10 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, ఈ సంఖ్య మరింత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సైకిళ్ల పంపిణీతో విద్యార్థులకు ఉపయోగం చేకూరుతుందని, సైకిల్ తొక్కేటప్పుడు సురక్షితంగా ఉండాలని జిల్లా ఎస్పీ మహేశ్ విద్యార్థులకు సూచించారు.

బీసీ రిజర్వేషన్లతో దిక్కుతోచని బీఆర్ఎస్

* స్థానిక ఎన్నికల్లో వారికి భంగపాటు తప్పదు
* బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ షబ్బీర్ అలీ

కామారెడ్డి,జూలై15 :

బీసీ రిజర్వేషన్లు, రైతులకు రుణమాఫీ, రైతుభరోసాతో బిఆర్ఎస్‌కు దిక్కుతోచడం లేదని అందుకే కావాలనే ఇతర అంశాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ మండిపడ్డారు. బిసిలపై మాట్లాడే హక్కు బిఆర్ఎస్‌కు లేదన్నారు. కవిత చేస్తున్న డ్రామాలు ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. ఇకపోతే ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని అన్నారు. గతంలో ప్రభుత్వ పథకాల పేరుతో 9ఏళ్లల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారీగా సంపాదించారని షబ్బీర్ ఆరోపించారు. ఉద్యోగాల భర్తీ, కరెంట్, జీతాలు తదితర విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ చేస్తోందని అన్నారు,. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. మిషన్ భగీరథ పెద్ద ఫ్రాడ్ అని తేలిందని అన్నారు. ధరణి ఒక దుర్మార్గమైన సాఫ్ట్‌వేర్ అని కూడా తేలిపోయిందని మండిపడ్డారు. ఏ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదన్నారు. పైపులు, ట్యాంకులు ఉన్నాయి గానీ నీళ్ళు రావడం లేదన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని స్పష్టం చేశారు. కరెంట్ కోసం బీఆర్ఎస్ చేసింది ఏంటి అని ప్రశ్నించారు. అప్పులుచేసి మింగారని అన్నారు. ఇవన్నీ రేపటి స్థానిక ఎన్నికల్లో చెప్పి ప్రజలతోనే నిలదీస్తామని అన్నారు. భద్రాద్రి, యాదాద్రి ప్లాంట్ల పేరుతో నిధులు దిర్విని యోగం చేశారని అన్నారు. అయినా బీఆర్ఎస్ నేతలకు అవగాహన రావడం లేదని విమర్శించారు. ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్ చేసింది ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్, హరీష్ పని అయిపోయిందన్నారు. ఎత్తిపోయిన బీఆర్ఎస్ గురించి ఏం మాట్లాడుతాం అంటూ వ్యాఖ్యలు చేశారు. లక్షల కోట్ల రూపాయలు దండుకోవడం తప్ప కేసీఆర్ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని కుటుంబం ఉండకూడదు అనేది కాంగ్రెస్ పాలసీ అని అన్నారు. అందుకే ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అందరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర అస్థి. గనులన్ని సింగరేణికి ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ అండతో ప్రైవేట్ సంస్థలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. ధరణి వల్ల లక్షల మంది తమ భూములపై హక్కులు కోల్పోయారన్నారు. ధరణి వల్ల ప్రజలకు చాలా నష్టం కలిగిందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ద్వారా ప్రజల సంపద ప్రజలకు పంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజల అవసరాలే తమ అజెండా అన్నారు. గతంలో సంపద, వనరులు, స్వేచ్ఛ పాలకులకే పరిమితమయ్యాయని అన్నారు. తాము ఏం చేశామో ప్రజలకు తెలుసన్నారు. తొమ్మిది ఏండ్లలో ఏదో అద్భుతం జరిగినట్టు కేటిఆర్ భ్రమ కల్పిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువత కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. ధరణితో తమ భూములు తమకు కాకుండా చేసారని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని చెప్పుకొచ్చారు. తెలంగాణలో స్వేచ్ఛనే లేకుండ పోయిందన్నారు. భయం భయంగా బతకాల్సిన పరిస్థితి తెలంగాణలో ఉండేదన్నారు. ఇచ్చిన హామీల అమలుకు సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇవే స్థానిక ఎన్నికల్లో మరోమారు బిఆర్ఎస్, బిజెపిలను దెబ్బకొట్టేలా చేస్తామని అన్నారు.

బీసీల్లో ముస్లింలకు చోటు తగదు

* దీనిపై బీజేపీ త్వరలోనే ఉద్యమిస్తుంది: బండి

కరీంనగర్,జూలై15 :

తెలంగాణలో అమలు చేయనున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అదే జరిగితే అసెంబ్లీలోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బీసీ జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తామని చెప్పారు. ముస్లింలకు బిసిల్లో చోటు కల్పించడం కేవలం ఓటుబ్యాంక్ రాజకీయలు తప్ప మరోటి కాదన్నారు. తెలంగాణలో12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా.. 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటని ప్రశ్నించారు. అలాగైతే బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమేనని అన్నారు. అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామని తెలిపారు. బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సీఎం రేవంత్ కు బండి సంజయ్ సూచించారు. బనకచర్ల విషయలో రాజకీయాలకు అతీతంగా సీఎంకు అండగా ఉంటామని వెల్లడిరచారు. రెండు తెలుగు రాష్ట్రాల్ర ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు.

నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

మొదటి పేజీ తరువాయి

మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండిరగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిరడి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరిబనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల్ర సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరిబనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్ర ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాల్రసీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు రాష్ట్రాల్ర తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలిసింది. కృష్ణా నదిపై పెండిరగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరిబనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది.

ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల్ర సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించు కొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరిబనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి

భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

* ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం
* ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ఫడ్నవీస్

ముంబై,జూలై15 :

టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను టెస్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయిపుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్ఈడీ లైట్లు, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, టెస్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 096 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటుంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

తెలంగాణకు అన్యాయం జరగదు

* బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి
* కేంద్ర హోంమంత్రి బండి సంజయ్

కరీంనగర్,జూలై15 :

తెలంగాణకు కేందప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల్ర ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాల్రు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిరిచ్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

* ఫార్మసీ, లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక
* మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి
* నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,జూలై15 :

నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కో

కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

- విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావు అరెస్ట్
- ఏసీబీ సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తింపు

హైదరాబాద్,జూలై15 :

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధిం చిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు– ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఎసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభిం చినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చించింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీ కాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు– పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఎసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వ రం ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఎసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ఇఎన్సీ మురళీ ధర్ రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎసిబి అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన ఉన్నారన్న అభియోగంపై ఆయన్ను తాజాగా అదుపులోకి తీసుకుంది. కాళేశ్వరం, మేడిగడ్డ అవినీతి, అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనేక మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. విజిలెన్స్ శాఖ విచారణ అనంతరం 17 మందిపై చర్యలకు సిఫార్సు చేయగా అందులో మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు కూడా ఉన్నారు.

స్థానిక ఎన్నికలకు అధికారులు సిద్ధం

- ఖరారైన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు
- రిజర్వేషన్ల ప్రకటనతో రానున్న కదలిక

హైదరాబాద్,జూలై15 :

ఉమ్మడి జిల్లాలు కనుమరుగు కావడంతో కొత్తా జిల్లాల ఆధారంగా జడ్‌పి ఎన్నికలు జరుగనున్నాయి. పరిషత్ ఎన్నికలే ముందు వస్తాయని అంటున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ స్థానం తగ్గిపోయింది. మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలోని గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల పక్రియ నుంచి ఈ జిల్లా లేనట్లుగానే అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్‌లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పంచాయితీరాజ్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు– చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానాలపై పడిరది. పంచాయతీ రాజ్‌శాఖ డీనోటిఫైడ్ చేసిన తర్వాత ఎంపీటీ–సీ స్థానాలు తగ్గినట్లు– అధికారులు పేర్కొన్నారు. కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండిరటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో

మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీటీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటు–చేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ డీలిమిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి. ఈ పంచాయతీలకు మున్సిపాలిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీ రాజ్ శాఖ వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ పక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గింది. అయితే, ఇటీ–వల నల్గొండ జిల్లాలోని హలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచాయతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచాయతీ రాజ్‌శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీ–లలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది.

ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

- క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి
- ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు

కాలిఫోర్నియా,జూలై15 :

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం–4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం–4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకిత భావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం–4 మిషన్ బృందం.. స్పేస్ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ–విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

గగన్‌యాన్‌కు శుభాంశు శుక్లా అనుభవం జోడింపు

- ఇస్రో సంస్థ వెల్లడి

న్యూఢిల్లీ,జూలై15 : యాక్సియం–4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఐఎస్ఎస్ వెళ్లి క్షేమంగా తిరిగి వచ్చారు. 18 రోజుల పాటు ఆయన అంతరిక్షంలో గడిపారు. దీనిపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో స్పందించింది. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో శుక్లా సొంతం చేసుకున్న అనుభవం గగన్‌యాన్ మిషన్‌కు ఎంతో కీలకం కానుందని ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ ఎం దేశాయ్ అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. ఈ యాత్ర విజయంతో రోదసిరంగంలో భారత్ శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకుంది. ఇది యావత్ ప్రపంచానికి గర్వకారణం. ఈ క్షణం భారత్‌కు మాత్రం అత్యంత ప్రత్యేకమైనదని హర్షం వ్యక్తంచేశారు. ఇదిలా ఉంటే.. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మిషన్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. భారత అంతరిక్ష కార్యక్రమాల్లో ఇది కీలకం కానుంది. ఈ క్రమంలో చేపడుతున్న పరీక్షలు విజయవంతం అవుతున్నాయి. ఈ గగన్‌యాన్ ప్రాజెక్టు ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది. గగన్‌యాన్ యాత్రను 2027 తొలి త్రైమాసికంలో చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఇటీవల వెల్లడిరచారు.రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన శుక్లా బృందం.. మంగళవారం మధ్యాహ్నం 3.01కి కాలిఫోర్నియా సముద్ర తీరంలో దిగింది. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం–4 కమాండర్ పెగ్గీ విట్సన్ పేర్కొన్నారు.

కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

- యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం
- ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా

న్యూఢిల్లీ,జూలై15 :

యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడిరచాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపివేసినట్లు– సమాచారం. ఈ కేసు మొదలైన ప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడిరచాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది.ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు. నిమిష కుటుంబం మాత్రం నిమిషను రక్షించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఉన్న ఒకదారి అగమ్యగోచరంగా మారింది. హతుడి కుటుంబం అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే.. చివరి నిమిషంలోనైనా నిమిషకు ఉరి తప్పే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితమే నిమిష ప్రియ కుటుంబం బ్లడ్ మనీ కింద 10 లక్షల డాలర్లు సిద్ధం చేసుకుంది. అయితే, నిమిష కుటుంబానికి, హతుడి కుటుంబానికి మధ్యవర్తిత్వం వహించిన లాయర్ దెబ్బ కొట్టాడు. పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేశాడు. తన ఫీజు చెల్లించే వరకు బ్లడ్ మనీ చర్చలు జరపనని తేల్చి చెప్పాడు. దీంతో ఎప్పుడో పూర్తి కావాల్సిన బ్లడ్ మనీ వాయిదా పడిరది. ప్రస్తుతం నిమిష ప్రియ కుటుంబం తరపున శామ్యుయెల్ జెరోమ్, షేక్ హబీబ్ హుమర్‌లు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు సమాచారం. 10 లక్షల డాలర్లు వెంటనే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నిమిష కుటుంబం.. హతుడి కుటుంబానికి చెప్పిందని సమాచారం. అయితే, మృతుడి కుటుంబం మాత్రం బ్లడ్ మనీ విషయంలో ఇంకా ఎలాంటి సమాధానం చెప్పలేదని తెలుస్తోంది. ఉరికి గంటల ముందు హతుడి కుటుంబం బ్లడ్ మనీకి ఒప్పుకుంటుందా అన్నది ఓ పెద్ద ప్రశ్నగా మారింది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న చర్యలకారణంగా ఉరిని యెమెన్ పాలకులు వాయిదా వేశారు. దీంతో బ్లడ్ మనీ చర్చలకు మరోమారు అవకాశం ఏర్పడింది.

బండి సంజయ్‌ను కలిసిన గురుద్వారా కమిటీ

శెనార్తి మీడియా, కరీంనగర్:

కరీంనగర్ గురుద్వారా నూతన కమిటీ సభ్యులు మంగళవారం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సర్దార్ హర్మిందర్ సింగ్, జనరల్ సెక్రటరీ సర్దార్ యస్పాల్ సింగ్‌లకు బండి సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ నేతలు సిక్కు సమాజం, గురుద్వారా సమస్యలను మంత్రికి వివరించారు. సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బల్బీర్ సింగ్, సర్దార్ రవీందర్ పాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించడంలేదని ఆత్మహత్యాయత్నం

శెనార్తి మీడియా, గంగాధర : సర్పంచ్ హోదాలో ఉన్నప్పుడు గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు చేపట్టారు. ఈ సర్పంచుల పెండింగ్ బిల్లులు పేమెంట్ చేయక, తెచ్చిన అప్పులు తీర్చలేక ఓ గ్రామ మాజీ సర్పంచ్ భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశారు. ప్రభుత్వం మాజీ సర్పంచులు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు పేమెంట్స్ కు నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తోంది. వివరాల్లోకి వెళితే.. గంగాధర మండలం లక్మిదేవిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్మి భర్త రవి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం పేమెంట్ చేయక, తెచ్చిన అప్పులు తీర్చలేక మనస్తాపం చెంది ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ఆత్మహత్యయత్నానికి పాల్పడి అపస్మారక స్థితికి చేరిన రవి పరిస్థితిని గ్రహించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ సివిల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వెంటిలెటర్ పై చికిత్స పొందుతున్న తాళ్ల రవిని మాజీ ఎమ్మెల్యే సంకె రవిశంకర్, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా కన్వీనర్ జోగు సాగర్, మాజీ సర్పంచులు మేచినేని నవీన్ రావు, వేముల దామోదర్, మల్లేశం, అనిత–ఆదిమల్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల మధుసూదన్ పరామర్శించారు.

రజకుల ఫిర్యాదుతో నిర్మాణం నిలిపివేత

శెనార్తి మీడియా, శంకరపట్నం:

మొలంగూర్ లో రజకుల ఫిర్యాదుతో గ్రామ పంచాయతీ అధికారులు నిర్మాణ పనులను నిలిపివేశారు.గ్రామ శివారులోని సర్వే నంబరు 782లో పూర్వం తెలుగుదేశం ప్రభుత్వం రజకుల కోసం ధోబీ ఘాట్ నిర్మించింది. అయితే, మొలంగూర్ మాజీ సర్పంచ్ అనే వ్యక్తి, ఆ భూమిని అక్రమంగా తన పేరుపై రిజిస్టర్ చేసుకొని, కొన్ని భాగాలను గ్రామస్థులకు లక్షల రూపాయలకు విక్రయించినట్లు రజకులు ఆరోపించారు.విక్రయించిన స్థలంలో ధోబీ ఘాట్ కూల్చివేసి కొత్తగా నిర్మాణం చేపట్టడంపై రజకులు ఆగ్రహం వ్యక్తం చేసి, ఈ నెల 14న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, కరోబార్ దాసరి మొగిలయ్య వెంటనే స్పందించి పనులను నిలిపివేశారు. గ్రామస్థులు అనుమతుల గురించి ప్రశ్నించగా, గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని కార్యదర్శి శ్రీనివాస్ స్పష్టం చేశారు.క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, రజకుల హక్కులను కాపాడాలని, వారి జీవనోపాధికి రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

* ఆర్టీసీలో ఉచిత రవాణా కల్పించాలి
* ఏఐఎస్ఎఫ్ డిమాండ్
* విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం

శెనార్తి మీడియా, గన్నేరువరం:

విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని, ఆర్టీసీలో ఉచిత రవాణా కల్పించాలని ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే మంత్రులను అడ్డుకునే దాకా ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించింది. గన్నేరువరం మండలంలోని గునుకులకొండాపూర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ మండల కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ, విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని మండిపడ్డారు. పెండింగ్‌లో

ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయకుండా విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పెట్టడమే కాకుండా, వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో విడుదల కాని బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే చెల్లిస్తామని చెప్పి, ఇప్పుడు ఏడాది గడిచినా అమలు చేయకపోవడం సిగ్గు చేటని రమేష్ ధ్వజమెత్తారు. ఫీజులు చెల్లించకపోతే విద్యార్థులు చదువును ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. ఆర్టీసీ బస్సు పాస్ చార్జీలు తగ్గించాల్సింది పోయి పెంచడం తప్పని, ప్రతి విద్యార్థికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సవతి తల్లి ప్రేమ చూపే ప్రభుత్వాలు ఎక్కువ కాలం నిలువలేవని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ ఫీజు బకాయిలను పూర్తిగా విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్లు అమలు చేయకపోతే దశలవారీ ఆందోళనలతో మంత్రులను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్, మండల నాయకులు ముల్కల పవన్, నితిన్, గణేష్, రేవత్, ప్రణీత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

శెనార్తి మీడియా, జమ్మికుంట:

పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు నివారించవచ్చని జమ్మికుంట మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ అన్నారు. బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కార్తికేయ హాస్పిటల్ వైద్య బృందం మంగళవారం ఆబాది జమ్మికుంటలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించింది. ముందస్తు వైద్య పరీక్షల ద్వారా క్యాన్సర్, గుండె వ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్‌లను నివారించవచ్చని వైద్యులు ముక్కా శరత్ బాబు, మౌనిక తెలిపారు రోజుకు ఐదు గ్రాములకంటే ఎక్కువ ఉప్పు తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరించారు. కార్యక్రమంలో బాలవికాస సెంటర్ మేనేజర్ సులోచన, కోఆర్డినేటర్ సుమలత, హాస్పిటల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, దయ్యాల శ్రీనివాస్, అయితా అశోక్, దొడ్డే శ్రీకాంత్, పోడేటి అనిల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు భారీగా హాజరయ్యారు.

మహిళా సంఘ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు

శెనర్తి మీడియా, బెజ్జంకి:

బెజ్జంకి మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘ సభ్యులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు సిద్దిపేట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య పర్యవేక్షణలో జిల్లా మెడికల్ అధికారుల అనుమతితో ఈ కార్యక్రమం నిర్వహించారు.మొత్తం 39 మంది సభ్యులకు బెజ్జంకి మెడికల్ ఆఫీసర్ మాధురి ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా సభ్యురాళ్ల ఆరోగ్య ప్రొఫైల్స్ రూపొందించారు.కార్యక్రమంమూడు రోజులపాటు జరగనుంది.ఈ కార్యక్రమంలో ఏపీఎం నర్సయ్య సీసీలు సారయ్య,పద్మ,గ్రామ సంఘ అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షురాలు, వీవోఏలు,ఎమ్మెస్,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మికుంట ప్రభుత్వ దవాఖాన తనిఖీ

శెనార్తి మీడియా, జమ్మికుంట:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి బెడ్ వద్దకు వెళ్లి రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, జ్వరం, విరోచనాలు, వాంతులు వంటి సమస్యలు వచ్చిన వెంటనే ఆసుపత్రిని సంప్రదించాల్సిందిగా ప్రజలకు సూచించారు. నార్మల్ డెలివరీల ప్రాధాన్యతపై డాక్టర్లు, సిబ్బందికి దిశానిర్దేశం ఇచ్చారు. రోగుల మందుల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రి ఏవో మొహమ్మద్ నజముల ఖాన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వేములవాడలో ఘనంగా బోనాల జోట కోడెలు ఉత్సవం

శెనార్తి మీడియా, వేములవాడ:

వేములవాడ బద్దీ పోచమ్మ వీధిలో మంగళవారం శ్రీరాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో జోట కోడెలు, బోనాల కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వర స్వామికి కోడెలు కట్టి ప్రత్యేక పూజలు చేయడం, బద్దీ పోచమ్మకు బోనం సమర్పించడం, గొర్రె పిల్లలతో పాటు దప్పు చప్పులతో అమ్మవారిని అలరించడం వంటి సంప్రదాయ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమం 12వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ప్రతి ఆషాఢ మాసంలో ఈ ఉత్సవాన్ని స్థానికంగా ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. వ్యాపారుల సంఘం అధ్యక్షుడు పిన్నింటి హన్మాండ్లు మాట్లాడుతూ, వ్యాపార అభివృద్ధి, కుటుంబ సుఖశాంతి, సమృద్ధి, సకాలంలో వర్షాలు పడాలని దేవతలను ప్రార్థిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ, ఎల్ల పోశెట్టి, కూర దేవయ్య, కుస హరీష్, నక్క వేణు, ఆడెపు శ్రీనివాస్, మంత్రి రమేష్, ఐతం శంకర్, ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల నాగరాజు, వంగల శ్రీధర్, బేంద్రం తిరుపతిరెడ్డి, మిరియాల సుధాకర్, దుస్స మల్లేశం, యాదగిరి సూర్, గంగయ్య, లింబాద్రి, నాగుల చంద్రశేఖర్, బొడ్ల రమేష్, జయారం దేవయ్య, మారం శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, దొంతుల నవీన్, దయ్యాల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, రాము, దుస్స శ్రీనివాస్, మహాదేవ్, జిందము మహేష్, దుంపెటి లక్ష్మణ్, గంప పండరి, సాంబయ్య, జవాడ శ్రీనివాస్, మిర్యాల వేణు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ చేసిన డీఈవో శ్రీనివాస్ రెడ్డి

శెనర్తి మీడియా, బెజ్జంకి:

బెజ్జంకి మండలంలోని పెరుకబండ, గుండారం, పోతారం ప్రాథమిక పాఠశాలలు,గుండారం ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా అధికారి (డీఈవో) శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజన పథకం అమలు, హాజరు రిజిస్టర్లు, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలు, పాఠశాల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీఈవో ఉపాధ్యాయులకు సూచిస్తూ, ప్రతిరోజూ విద్యార్థుల ఎఫ్.ఆర్.ఎస్ నమోదు చేయాలని, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, విద్యార్థులకు పంపిణీ చేసిన దుస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో సమయానికి నమోదు చేయాలని సూచించారు.

ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఓరుగంటి ఆనంద్

శెనార్తి మీడియా, బెజ్జంకి:

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భారతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తదుపరి ఆయన విలేకరుల సమావేశంలో ఆహార భద్రత చట్టం పట్ల అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. వీరాపూర్, బెజ్జంకి అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలనే అవగాహన లేదన్నారు. ఈ రెండు అంగన్వాడి కేంద్రాల్లో చంటిపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందించే గుడ్లు 50 గ్రాములు ఉండాలని కానీ 27 గ్రాములే ఉన్నాయని, సరైన పరిమాణం లేకుండా సుమారు 30 నుంచి 40 శాతం గుడ్లు చాలా చిన్నవిగా ఉండటం పట్ల అసహనాన్ని వ్యక్తం చేసి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి గుడ్లను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ పట్ల చర్యలు తీసుకోవడంతో పాటు రికవరీ చేసి కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టి తిరిగి మంచి గుడ్లను సప్లై చేసేవిధంగా చర్యలు తీసుకొని కమీషన్ కార్యాలయానికి వివేదికను అందించాలని ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా బెజ్జంకి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఇంటికి పాలు

,గుడ్లు అందిస్తున్నారు తప్ప భోజనాన్ని వండి అందించడం లేదు అని గమనించడం జరిగింది. పిల్లలు ఉండే పరిసర ప్రాంతంలో శుభ్రత లేకపోవడాన్ని గమనించడం జరిగిందన్నారు. వారిపైన శాఖ పరమైన చర్యలు తీసుకొని విధుల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందని,అక్కడ పిల్లలకు అందించే బోజన వసతి పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.కానీ అక్కడ పిల్లలకు ఇబ్బందులు తలెత్తితే పిర్యాదులు చెయ్యడానికి పిర్యాదుల పెట్టే లేకపోవడం అధికారుల ఫోన్ నంబర్లు లేకపోవడాన్ని గమనించామని, అదేవిధంగా బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చెయ్యడం జరిగిందన్నారు. ఈ మండలంలో గర్భిణీ స్త్రీలకు,మరియు డెలివరీ అయిన స్త్రీలకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు, జన్మించిన పిల్లలు ఆరోగ్య కరంగా జన్మిస్తున్నారా లేదా అని డాక్టర్ గారితో మాట్లాడడం జరిగిందన్నారు. స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనికి చేసి పిల్లలతో మాట్లాడడం జరిగిందన్నారు,

ఉపాధి హామీలో మొక్కల తొలగింపు: రైతుకు నోటీసు

శెనార్తి మీడియా, గన్నేరువరం:

గన్నేరువరం మండలం గునుకులకొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద నాటిన మొక్కలను అక్రమంగా తొలగించిన ఒక రైతుకు అధికారులు నోటీసు జారీ చేశారు. గునుకులకొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం, గుండ్లపల్లి శివారు నుండి గునుకులకొండాపూర్ బస్టాప్ వరకు రోడ్డు పక్కన ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ క్రమంలో, రైతు ఎల్లయ్య (జాగిరి అంజవ్వ భర్త) తన ఖాతా నంబర్ 3620055006 కింద నాటిన 22 మొక్కలను చట్ట విరుద్ధంగా తొలగించినట్లు గుర్తించారు. ఈ చర్య *తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం - 2018లోని సెక్షన్ 96(2)*కు విరుద్ధమని అధికారులు తెలిపారు. ధ్వంసం చేసిన మొక్కల విలువ *రూ.3,628 (మూడు వేల ఆరువందల ఇరువై ఎనిమిది రూపాయలు)* గా అంచనా వేశారు. ఈ మొత్తాన్ని మూడు రోజుల్లోగా పంచాయతీకి చెల్లించాల్సిందిగా కోరుతూ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట గడువులోగా చెల్లించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామ పంచాయతీ కార్యదర్శి హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల్లో భాగంగా నాటిన మొక్కలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.

పంచాయితీ ఎన్నికలపై బీఆర్ఎస్ నజర్

* మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ సమాలోచనలు

శెనర్తి మీడియా, మహబూబ్‌నగర్ :

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయితీ ఎన్నికలు బిఆర్ఎస్ నేతలకు సవాల్ కానున్నాయి. ముఖ్యంగా మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ తదితరులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బిసి కేడర్‌లో ఉత్సాహం నింపుతున్నారు. ప్రస్తుతం 1,686 పంచాయతీలు, 800 ఎంపీటీసీ, 77 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. గతంలో వనపర్తి జిల్లాలో 255 పంచాయతీలు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 268కి చేరింది. ఏదుల నూతన మండలం ఏర్పాటు కావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని కొన్ని గ్రామాలను ఏదుల మండలంలో విలీనం చేశారు. అలాగే ఏదుల జడ్పీటీసీ స్థానం కూడా కొత్త మండల ఏర్పాటుతో పెరిగింది. జోగులాంబ గద్వాల జిల్లాలో కూడా కొత్తగా ఎర్రవల్లి జడ్పీటీసీ స్థానం పెరిగింది. నారాయణపేట జిల్లాలో కొత్తపల్లి, గుండుమాల్ జడ్పీటీసీ స్థానాలు కొత్తగా అయ్యాయి. కొత్త మండలాలు, పంచాయతీలకు అనుగుణంగా ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. కొన్ని కొత్తగా మునిసిపాలిటీలుగా ఏర్పడగా.. వాటి పరిధిలోకి కొన్ని పంచాయతీలను విలీనం చేయనున్నారు. వాటికి మునిసిపాలిటీలతో పాటే ఎన్నికలు జరగనున్నాయి. ఇవన్నీ లెక్కలు వేసుకుని బిఆర్ఎస్ నేతలు కదులుతున్నారు. ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని సాగనున్నారు. ఇప్పటికే గ్రామాల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.

ద్రవ యూరియాతో దిగుబడులు పెంపు : ఇఫ్కో అధికారులు

శెనర్తి మీడియా, బెజ్జంకి:

మండలంలోని దాచారం రైతు వేదికలో మంగళవారం ఇఫ్కో సంస్థ,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా,నానో డిఏపి వాడకంపై మండల వ్యవసాయ అధికారి సంతోష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇఫ్కో సిద్దిపేట ఏరియా మేనేజర్ చంద్రబాబు నాయుడు, ఏఈఓ విజయ్ మాట్లాడుతూ, సాధారణ యూరియా, డిఏపి మొక్కలకు పూర్తిగా ఉపయోగపడకపోవడం, మిగిలిన భాగం నేల,వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్నందున కేంద్ర ప్రభుత్వం ద్రవరూపంలో ఉన్న నానో యూరియా, నానో డిఏపి ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.500 మిల్లీ లీటర్ల నానో యూరియా బాటిల్ ఒక యూరియా బ్యాగ్‌కు సమానమని, దీని ధర రూ.225 మాత్రమేనని పేర్కొన్నారు. నానో యూరియాను మొక్కలపై నేరుగా పిచికారీ చేయడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గి, పంటల ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుందని వివరించారు.ఈ సదస్సులో పలువురు రైతులు, అధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే బెజ్జంకి మండలంలో కొంతమంది రైతులు నానో యూరియా వినియోగం ప్రారంభించారని తెలిపారు. అనంతరం డ్రోన్ ద్వారా నానో యూరియాని గాజే శ్రీనివాస్ పత్తి పంటలో పిచికారీ చేసి డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

అర్హులకు అందేలా సంక్షేమ పథకాలు

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- లక్షెట్టిపేటలో రేషన్ కార్డుల పంపిణీ..

శెనార్తి మీడియా, మంచిర్యాల

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం లక్షెట్టిపేట మండల తహశిల్దార్ కార్యాలయం ఆవరణలో జరిగిన రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమాసాగర్రావుతో కలిసి లబ్దిదారులకు కార్డులు అందజేశారు.

కొత్త రేషన్ కార్డుల పంపిణీతో వేడెక్కిన లక్షెట్టిపేట

రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్న వేళ మంచిర్యాల నియోజకవర్గంలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో కొత్త కార్డుల పంపిణీ పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... ప్రభుత్వం ఉచితంగా ప్రతీ ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యాన్ని అందిస్తోందని తెలిపారు. సంక్షేమ పాలనకు ప్రజలు తిరుగులేని మద్దతు ఇస్తున్నారని, వారి ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులందరికీ చేరవేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రేషన్కార్డు లేని వారు మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తున్నామని చెప్పారు. ఒకే కుటుంబంలో ఉండి ప్రత్యేక రేషన్కార్డు కావాలనుకునేవారు, మొదట పాత కార్డులో నుంచి తమ వివరాలు తొలగించుకొని కొత్తదానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.డిసెంబర్ 2024లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తుల ఆధారంగా జనవరి 26, 2025 నుండి నూతన రేషన్కార్డుల పంపిణీ ప్రారంభమైందని తెలిపారు. ఇప్పటివరకు 21 వేల దరఖాస్తుల్లో 9 వేల రేషన్కార్డులు మంజూరు చేయగా, 3 వేల దరఖాస్తులు తిరస్కరించామని, 2 వేల దరఖాస్తులు ఇంకా పెండింగ్లో ఉన్నాయని వివరించారు.లక్షెట్టిపేట మండలంలో 1,538 కొత్త రేషన్కార్డులు అందించడంతో పాటు 2,084 మందిని సర్దుబాటు చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది ఇంటింటా వచ్చి వివరాలు సేకరించి అర్హులుగా గుర్తించినవారికి కార్డులు అందజేస్తున్నారని పేర్కొన్నారు.జూన్, జూలై, ఆగస్టు నెలలలో

చౌకధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిని 10 లక్షల రూపాయల వరకు పెంచినట్టు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం తొలిదశలో ఇండ్లు మంజూరు కాగా, మిగిలిన మూడు విడతలు త్వరలో చేపట్టనున్నామని పేర్కొన్నారు. పి.వి.టి.జి., ట్రాన్సెజెండర్లు, ఎస్.టి.లకు ప్రత్యేక ఇండ్ల కేటాయింపులు జరుగుతున్నాయని తెలిపారు.ఇండ్లు పొందిన లబ్దిదారులు నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సొంత ఇంటి స్థలం కలిగిన అర్హులు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రాయితీ గ్యాస్ సిలిండర్ (రూ.500కి) మరియు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొరకు మండల అభివృద్ధి కార్యాలయం / మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రేషన్కార్డు, విద్యుత్ బిల్లు తీసుకెళ్లి ఈ-పాస్ ద్వారా అనుసంధానం చేసుకుంటే పథకాలు వర్తిస్తాయని వివరించారు. ఆధార్ అనుసంధానమైన బ్యాంక్ ఖాతాలోనే రాయితీ జమ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

శెనార్తి మీడియా, శంకరపట్నం

శంకరపట్నం మండలం కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. మంగళవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే ఎస్ఐ ని సన్మానించారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, ఈ సముద్రం ఇస్సాముద్దీన్,గొట్టే మధు, చందు,మమ్మద్ షారుక్, యువజన కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

మందమర్రి టిపిఓను బదిలీ చేయాలంటూ బీఎస్పీ డిమాండ్

శెనార్తి మీడియా, మంచిర్యాల

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ను వెంటనే బదిలీ చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగును కలిసి వినతిపత్రం సమర్పించిన జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.డిప్యూటేషన్పై వచ్చిన టిపిఓ కేవలం రెండు రోజులు మాత్రమే విధులు నిర్వహించాల్సినప్పటికీ, ఆ రెండు రోజులు కూడా ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ కార్యాలయంలో నిత్యవిధులు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయన్నారు. ఇప్పటికే ముగ్గురు టిపిబివోలు విధుల్లో ఉన్నా, వారిని సమన్వయం చేసే అధికారి లేకపోవడంతో పనులు నిలిచిపోయాయని, వారికి జీతాలు మాత్రమే చెల్లిస్తున్న దుస్థితి నెలకొందన్నారు.సామాన్య ప్రజల పనులు నిలిచిపోవడం దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత అధికారిని బదిలీ చేసి పూర్తిస్థాయి టిపిఓను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, నాయకులు ఎండి మతిన్ ఖాన్, ఎస్.కె. రహీం బాబా పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు..

- ఇందిరా మహిళా భవన్ నిర్మాణాన్ని వేగవంతం చేయండి
- అధికారులకు ఆదేశాలు
- విద్యార్థుల కోసం నాణ్యమైన బోధన, ఆరోగ్యకరమైన భోజనం కల్పించాలి

శెనార్తి మీడియా, మంచిర్యాల

మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం పాతమంచిర్యాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా భవన్ను సందర్శించి, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, డైరీ ఫార్ములు, ఇతర స్వయం ఉపాధి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. అంతేగాక, పెట్రోల్ బంక్ల ఏర్పాటుకు కూడా మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. దండేపల్లి మండలంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్కు శంఖుస్థాపన జరిగినట్టు గుర్తు చేశారు.నాగరిక సదుపాయాలతో కూడిన మహిళా భవన్ నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని, అధికారులు, గుత్తేదారులు పరస్పర సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు.అనంతరం కలెక్టర్ నస్పూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించిన ఆయన, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను సమీక్షించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, అదనపు గదులు వంటి సదుపాయాలు అందించబడుతున్నాయని చెప్పారు. నిష్ణాత ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన బోధనను అందిస్తున్నట్లు వివరించారు.విద్యార్థులు కలిగిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో పోషకాహారాన్ని సకాలంలో అందించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసరాలు వినియోగించాలన్నారు. శుద్ధమైన త్రాగునీరు అందించడంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యంపై schools యాజమాన్యం శ్రద్ధ వహించాలని, బోధన అర్థమయ్యేలా ఉండాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పాఠశాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థినులతో మాట్లాడిన కలెక్టర్, పాఠశాలలో అందుతున్న సదుపాయాలు, బోధనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సిపిఐ

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి
- పంజాల శ్రీనివాస్

శెనార్తి మీడియా, జమ్మికుంట

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అన్ని స్థానాల్లో బరిలోకి దిగనున్నట్టు జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మండలాల వారిగా అంతర్గత సమావేశాలు నిర్వహిస్తూ, కార్యాచరణ రూపొందించుకుంటూ ముందుకు సాగుతామని చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేస్తామని తెలిపారు.గత బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పటికీ అర్హులైన పేదలకు ఇవ్వకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన ఇండ్లు పంపిణీ లేక మూతపడ్డ పరిస్థితిలో శిథిలావస్థకు చేరుతున్నాయని, కొన్ని చోట్ల అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు అయినా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీపై ఏ చొరవ తీసుకోకపోవడం పేదల పట్ల ఆ పార్టీల నిర్వాకాన్ని స్పష్టం చేస్తోందన్నారు. జమ్మికుంట మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఇండ్లను ఆక్రమించి అర్హులైన వారికి కట్టబెట్టే చర్యలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జమ్మికుంట, ఇల్లందకుంట మండల సిపిఐ కార్యదర్శులు గజ్జి ఐలయ్య, మాదారపు రత్నాకర్, నాయకులు బొజ్జం రామ్ రెడ్డి, సారయ్య, శంకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయ విభాగాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలి

- కరీంనగర్ నగరపాలక సంస్థలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ

శెనార్తి మీడియా, కరీంనగర్

నగరపాలక సంస్థ అన్ని విభాగాల్లో అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. మంగళవారం కమిషనర్ కార్యాలయంలోని పలు విభాగాలు, ఆవరణను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ, సానిటేషన్, ఎస్టాబ్లిష్ మెంట్, అకౌంట్స్, పౌరసేవా కేంద్రం, పశనాలయం, బర్త్ అండ్ డెత్, రికార్డులు వంటి విభాగాలను ఆయన పరిశీలించారు. ప్రతి సెక్షన్ లో అధికారుల వద్ద సిబ్బంది పరిస్థితులు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి సెక్షన్ కు చాంబర్లు, ఫర్నిచర్, ర్యాకులు, కబోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మంచి నీటి వసతి, లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటుతో పాటు టాయిలెట్ల శుభ్రతపై దృష్టి పెట్టాలని చెప్పారు. అవసరమైతే మరమ్మతులు, పెయింటింగ్ చేయించాలని, స్క్రాప్ తొలగించాలని అధికారులను ఆదేశించారు.కార్యాలయ భద్రత కోసం ప్రతి విభాగంలో సీసీ టీవీలు అమర్చాలని ఐసీసీసీ ఏజెన్సీని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు వేణు మాధవ్, ఖాదర్ మొహియుద్దీన్, ఈఈలు సంజీవ్ కుమార్, రొడ్డ యాదగిరి, ఇంచార్జ్ డీసీపీ బషీరొద్దిన్, ఏసీపీ శ్రీధర్, డీఈలు లచ్చిరెడ్డి, ఓం ప్రకాష్, ఏఈ సతీష్, విభాగాల సూపరింటెండెంట్లు, ఐసీసీసీ ఏజెన్సీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

- గోడు వెళ్లబోసుకున్న విద్యార్థినులు
- కుక్ సస్పెన్షన్కు ఎమ్మెల్యే ఆదేశం

శెనార్తి మీడియా, శంకరపట్నం

శంకరపట్నం మండలం కేశవపట్నంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహంలో మంగళవారం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థినులకు అందించే భోజనం నాణ్యతపై దృష్టి సారించిన ఎమ్మెల్యే, స్వయంగా డైనింగ్ హాల్లోకి వెళ్లి వంటకాలను పరిశీలించారు.మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థినులు క్యూలో ఉండగా, ఎమ్మెల్యే నేరుగా వంటకాలను రుచి చూశారు. ఈ సమయంలో కొందరు విద్యార్థినులు కన్నీళ్లతో తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. చపాతీలు అడిగితే కుక్ రేణుక దూషిస్తుందని, కూరల్లో రుచి ఉండటం లేదని, మెనూ సరిగా పాటించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినుల ఫిర్యాదులు విన్న ఎమ్మెల్యే, స్వయంగా భోజనం చేసి, కూరల్లో ఉప్పు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వంట సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కుక్ రేణుకను తక్షణమే సస్పెండ్ చేయాలని కేజీబీవీ కోఆర్డినేటర్కు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో పథకాలు అమలు చేస్తుంటే, ఇలాంటి నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం, ఎమ్మెల్యే తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వారికి పాఠాలు బోధించి, పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసిల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.కేజీబీవీ తనిఖీ తర్వాత, ఎమ్మెల్యే కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సందర్శించారు. అక్కడ మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పాఠశాలలను సందర్శించిన ఆర్జేడీ

శెనార్తి మీడియా,శంకరపట్నం: వరంగల్ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) కే. సత్యనారాయణ రెడ్డి మంగళవారం ఎరడపల్లిలోని జెడ్పి హెచ్ఎస్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) మరియు ఎంపిపిఎస్ (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల)లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల అభివృద్ధి, మౌలిక సౌకర్యాలు, విద్యార్థుల హాజరు, బోధన ప్రమాణాలపై ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి, చదువుపట్ల వారి ఆసక్తి, అవసరాల గురించి ఆరా తీశారు. పాఠశాలల్లో భౌతిక వసతులు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు పై కూడా పరిశీలించారు. పాఠశాలల్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర

ఆసిఫాబాద్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మం త్రి హర్ష మల్హోత్ర అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, కోవ లక్ష్మి, అదనపు ఎస్పీ చిత్తరంజన్, కేంద్ర మంత్రి వ్యక్తిగత కార్యదర్శి భరత్‌తో కలిసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై కోట్లా రూపాయలు ఖర్చు చేస్తున్నామని, నిర్ణీత సమయంలో పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో అమలు చేసేందుకు, అర్హులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 117 ఆస్పిరేషనల్ జిల్లాలను గుర్తించిందని, ఆసిఫాబాద్ జిల్లా కూడా ఆస్పిరేషనల్ జిల్లాకు ఎంపికైందని తెలిపారు. ప్రధానమంత్రి సంకల్పం ప్రకారం ప్రతి ఆస్పిరేషనల్ జిల్లాలో నీతి అయోగ్ ద్వారా గిరిజనులకు మౌలిక వసతులు కల్పన కొరకు క్షేత్రస్థాయిలో సమీక్షించేందుకు ప్రతి ఆస్పిరేషనల్ ప్రాంతంలో కేంద్ర మంత్రులు పర్యటించి అమలు చేస్తున్న పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రధానమంత్రి జన్ మం పథకంలో భాగంగా పివిటిజి గిరిజనుల గ్రామాలలో మౌలిక వసతులు, ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, వైద్య సేవలు, సామాజిక భవనాలు నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ జల్ మిషన్ క్రింద శుద్ధమైన త్రాగునీటిని అంస్తున్నామని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద అర్హులైన వారందరికీ 100 రోజులు పనిని కల్పించాలని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద మంజూరైన రహదారుల పనులు త్వరగా పూర్తిచేయాలని, ప్రధానమంత్రి సమ్మన్ యోజన, ప్రధానమంత్రి కిసాన్ క్రింద అర్హులైన ప్రతి లబ్ధిదారులకి ఫలాలు అంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద డైరీ ఫామ్, క్యాటల్ చెట్ల నిర్మాణాలు చేపట్టాలని, పోషణ్ అభియాన్ క్రింద గర్భిణులు, బాలింతలు, బరువు, ఎత్తు తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి పోషక విలువలు కగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. స్వచ్ఛ అంగన్ వాడి కేంద్రాలలో మౌక వసతులు కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో 100 శాతం వైద్యులు, నర్సులు, సిబ్బంది ఖాళీలు లేకుండా భక్తి చేయాలని, అర్హులైన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ క్రింద పి.వి.టి.జి. లు 3 వేల 500 కుటుంబాలకు అందరికీ నివాస గృహాలు నిర్మించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కేంద్రానికి చేరుకున్న కేంద్రమంత్రికి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం శ్యాం ప్రసాద్ ముఖర్జీ మిషన్ కింద నిర్మించిన జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి రీడింగ్ గదులు, లైబ్రరీ గ, మినరల్ వాటర్ ప్లాంట్లను పరిశీలించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులను గ్రంథాలయంలో కృస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలతో కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జనకాపూర్ లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇండ్ల భవనాన్ని పరిశీంచి లబ్ధిదారులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అర్హులైన నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేస్తున్నామని, ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అంంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని తుంప్లె గ్రామంలో జాతీయ జెండా మిషన్ క్రింద అందిస్తున్న శుద్ధ నీటి ట్యాంకును పరిశీంచారు. గ్రామంలోని ఇగురపు లక్ష్మి ఇంటిని సందర్శించి శుద్ధ జలం అందుతున్న వివరాలను యజమానితో మాట్లాడి తెలుసుకున్నారు. ఉదయం, సాయంత్రం శుద్ధమైన త్రాగు నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో మావోల లొంగుబాటు

పెద్దపల్లి,జూలై15: పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఇద్దరు నేతలు పోలీసులకు లొంగిపోయారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈ వివరాలను వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఒకరు తెలంగాణ రాష్ట్ర కమిటీ- సభ్యుడు ఆత్రం లచ్చన్న అలియాస్ గోపన్న కాగా, మరొకరు బస్తర్ ఏరియా కమిటీ- కార్యదర్శిగా పనిచేసిన చౌదరి అంకూభాయ్. వీరిద్దరూ గత 30 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొంటూ అజ్ఞాత జీవితం గడిపారు. ముఖ్యంగా లచ్చన్న మంచిర్యాల జిల్లా చెన్నూరు సమీపంలోని పారుపల్లి గ్రామానికి చెందినవారు. పార్టీ లోపలున్న అనేక విభేదాలు, ఆరోగ్య సమస్యలు, వయస్సు పెరుగుతున్న కొద్దీ ఒడిదుడుకుల జీవితాన్ని

కొనసాగించడం కష్టంగా మారటంతో ఈ నేతలు రహస్య అజెండాను విడిచి ప్రభుత్వానికి లొంగిపోయినట్లు- తెలుస్తోంది. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. పోలీస్ శాఖ తరపున లచ్చన్నకు రూ.20 లక్షలు, అంకూభాయ్‌కు రూ.5 లక్షలు నగదుగా బహుమతిగా అందజేశారు. వీరి లొంగింపు మావోయిస్టు ఉద్యమానికి మరో తీవ్రమైన దెబ్బగా భావిస్తున్నారు. లొంగిపోయినవారికి ప్రభుత్వం పునరావాసం, భద్రతతో పాటు- జీవనోపాధి కల్పనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వ విధానాల ప్రకారం ఈ దంపతుల పునర్వాస పక్రియ చేపడతామని తెలిపారు. ఈ లొంగింపు ఘటనతో మావోయిస్టు ఉద్యమ బలహీనపడుతున్న సంకేతాలే తెలుస్తున్నాయి. అటు- పోలీసుల వ్యూహాత్మక చర్యలు, ఇటు- ప్రభుత్వ పునరావాస పథకాలు ప్రభావితం చేస్తున్నట్లు- నిపుణుల అభిప్రాయం.

కేంద్ర మంత్రికి సన్మానం

ఆసిఫాబాద్ టౌన్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి మంగళవారం వచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్రాకు బిజెపి సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్ రావు పార్టీ నాయకులతో కలిసి ఆయనను ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పెంటూ, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సుచిత్, నాయకులు ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి జర్నలిస్టుల వినతి

ఆసిఫాబాద్ టౌన్ : కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి మంగళవారం వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టుల రైల్వే పాసుల రాయితీ పునరుద్దించాలని, జర్నలిస్టులకు టోల్ ప్లాజా రుసుము మీనహాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ వేణుగోపాల్, సాయికుమార్, వారణాసి శ్రీనివాస్, సదాశివ్ , పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్య కేసు

భర్తతో పాటు కుటుంబ సభ్యుల అరెస్ట్

హన్మకొండ,జూలై15: డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్య కేసులో ఆమె భర్త సృజన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులైన ప్రత్యూష భర్త సృజన్, ఆయన తల్లిదండ్రులు, సృజన్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్న సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వివరాలను ఏసీపీ పి.ప్రశాంత్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. సోషల్‌మీడియా ఇన్ఫ్లూయెన్సర్‌తో వివాహేతర సంబంధాన్ని వదిలిపెట్టబోనని భర్త తేల్చిచెప్పడంతోనే డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్యకు పాల్పడినట్లు- కాజీపేట పోలీసులు తెలిపారు. ప్రత్యూష-సృజన్ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. వీరి కుటుంబం హసన్‌పర్తిలోని కాకతీయ వింటేజ్ విల్లాస్‌లో స్థిరపడింది. కొన్నాళ్ల క్రితం ఓ ప్రైవేటు- ఆస్పత్రి పబ్లిసిటీ- కోసం యాజమాన్యం సోషల్‌మీడియా ఇన్ఫ్లూయెన్సర్‌ను పిలిపించారు. ఆమెతో సృజన్‌కు ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. అప్పటి నుంచి కుటుంబాన్ని పట్టించుకోని సృజన్.. భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. ఇన్ఫ్లూయెన్సర్‌ను వదిలిపెట్టలేనని తేల్చి చెప్పాడు. భర్తతోపాటు అత్తమామలు, ఇన్ఫ్లూయెన్సర్ వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 13న సృజన్, ప్రత్యూష మధ్య గొడవ జరిగింది. వివాహేతర సంబంధాన్ని వదిలేయాలని ఎంత చెప్పినా భర్త తన మాట వినకపోవడంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష.. అదే రోజు సాయంత్రం గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భార్య ఎంతసేపటికీ గది నుంచి బయటకు రాకపోవడంతో సృజన్ కిటికీ నుంచి చూడగా.. ప్రత్యూష ఉరివేసుకోవడం కనిపించింది. వెంటనే తన స్నేహితులకు సమాచారం అందించిన సృజన్.. వారి సాయంతో ప్రత్యూషను ఓ ప్రైవేటు- ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ ఘటనపై హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యూష తల్లి సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రత్యూష మరణించడంతో భర్త సృజన్, అత్తమామలు, ఇన్ఫ్లూయెన్సర్ పోలీసుల కంట కనిపించకుండా తప్పించుకొని తిరిగారు. కాకతీయ వింటేజ్ విల్లాస్ వద్ద పోలీసులు గస్తీ కాస్తున్న విషయం తెలియక మంగళవారం ఉదయం ఆ నలుగురు కారులో అక్కడికి చేరుకున్నారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆమె ఒంటిపై గాయాలు ఉన్నాయని, వారే హత్య చేశారని ప్రత్యూష తల్లిదండ్రులు ఆరోపించారు.

తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు

హైదరాబాద్, జూలై 15 : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు- ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు- తెలుస్తుంది. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

మెదక్ జిల్లా కాంగ్రెస్ నేత హత్య

అనుమానాస్పద మృతిపై పోలీసుల దర్యాప్తు

మెదక్, జూలై 15 : మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతరకు చెందిన కాంగ్రెస్ యువనేత మారెల్లి అనిల్ (35) అనుమానా స్పద రీతిలో మృతిచెందాడు. అతని కుడి భుజం నుంచి రెండు బుల్లెట్లు దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే ప్రత్యర్థులు ఆయనను కాల్చి చంపినట్లు తెలుస్తోంది. రియల్ వ్యవహారంలో ఈ ఘటనజరిగిందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శవపరీక్ష కోసం అనిల్ మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న అనిల్ తొలుత రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు- ప్రకటించారు. పెట్రోలు బంక్ నిర్వహిస్తున్న అనిల్.. సోమవారం రాత్రి మెదక్ నుంచి స్వగ్రామానికి కారులో బయల్దేరాడు. ఇదే మండలం చిన్నఘనపూర్ విద్యుత్తు ఉపకేంద్రం వద్ద కారు అదుపు తప్పి కల్వర్టుకు వాహనం ఢీకొట్టింది. దీంతో కారు పొలాల్లోకి దూసుకెళ్లింది. అనిల్‌కు తీవ్రగాయాలు కావడంతో అక్కడున్న వారు గమనించి మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. అయితే పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించగా బుల్లెట్ల విషయం వెలుగులోకి వచ్చింది. ప్రత్యర్థులు కారు ఆపి తుపాకీతో కాల్చినట్లు ప్రచారం సాగుతోంది.

బోధన్ మాజీ ఎమ్మెల్యేకు చుక్కెదురు

హైదరాబాద్,జూలై15 : బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని షకీల్ వేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. షకీల్‌పై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని ఆయన తరపున న్యాయవాది అన్నారు. అయితే, ఈ కేసులో అభియోగపత్రం దాఖలు చేయాల్సి ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు.. షకీల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రజాభవన్ ఎదురుగా ఉన్న బారికేడ్లను ఢీకొట్టిన ఘటనలో షకీల్ కుమారుడు సాహిల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా.. సాహిల్‌ను కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించారని షకీల్‌పై కూడా కేసు నమోదైంది.



బ్రిటన్ రాజు చార్లెస్-3ని కలిసిన భారత క్రికెటర్లు

భారత మహిళల, పురుషుల క్రికెట్ జట్లు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టీమ్ఇండియా క్రికెటర్లు మంగళవారం లండన్ లోని క్లారెన్స్ హౌస్ గార్డెన్‌లో బ్రిటన్ రాజు చార్లెస్-3ని కలిశారు. భారత జట్టుతో కలిసి గ్రూప్ ఫొటో దిగిన బ్రిటన్ రాజు.. జస్‌ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ తదితర ఆటగాళ్లతో ముచ్చటించారు. లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ మధ్య జరిగిన మూడో టెస్టు హైలైట్స్‌ను తాను చూసినట్లు కింగ్ చార్లెస్ టీమ్ఇండియా ప్లేయర్స్‌తో అన్నారు.'కింగ్ చార్లెస్-3ని కలవడం చాలా అద్భుతంగా ఉంది. ఆయన మాతో చాలా ఆప్యాయంగా మాట్లాడారు. లార్డ్స్ టెస్టులో సిరాజ్ ఔటైన విధానం చాలా దురదృష్టకరమని, బంతి పక్క నుంచి వెళ్లి స్టంప్స్‌ని తాకిందని మాతో అన్నారు' అని గిల్ వెల్లడించాడు.

లాస్ఏంజెలెస్ ఒలింపిక్స్-2028

దాదాపు 128 సంవత్సరాల తర్వాత తిరిగి క్రికెట్.. ఒలింపిక్స్‌లో స్థానం సంపాదించుకోనుంది. లాస్ఏంజెలెస్ ఒలింపిక్స్ 2028 నిర్వాహక కమిటీ ఈ మేరకు షెడ్యూలు విడుదల చేసింది. ఈ మ్యాచ్‌లు టీ20 ఫార్మాట్లో జరగనున్నట్లు తెలిపింది. మొదటి మ్యాచ్ జులై 12, 2028న నిర్వహించనున్నట్లు వివరించింది. ఒలింపిక్స్‌లో చివరిసారి 1900లో క్రికెట్ మ్యాచ్ జరిగింది. గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే అప్పుడు పోటీ పడ్డాయి. తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు లాస్ఏంజెలెస్ వేదికగా టీ20 ఫార్మాట్లో క్రికెట్ పోటీలు జరగనున్నాయి. పురుషులు, మహిళల విభాగంలో ఈ పోటీలు జరగనున్నాయి. స్వర్ణ, రజత, కాంస్య పతకాల కోసం ఆరు జట్లు పోటీ పడనున్నాయి.

షెడ్యూలు ఇదే..

- గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు జులై 12 నుంచి 18, జులై 22 నుంచి 28 వరకు రెండు సెగ్మెంట్లలో జరగనున్నాయి.
- సెమీఫైనల్, మెడల్ మ్యాచ్‌లు జులై 19 (పురుషులు), జులై 29 (మహిళలు) తేదీల్లో నిర్వహించనున్నారు.
- ప్రతిరోజూ డబుల్ హెడర్స్ జరపనున్నారు.
- ఒక్కో జట్టులో 15 మందితో కూడిన సభ్యులకు స్థానం కల్పించనున్నారు.
- ఇలా మొత్తంగా 180 మందికి అథ్లెట్ కోటాలు కేటాయించనున్నారు.
- ఈ మ్యాచ్‌లన్నీ లాస్ఏంజెలెస్‌కు దాదాపు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న పోమోనా ఫెయిర్ ప్లెక్స్ వేదికగా జరగనున్నాయి.

భారత్‌తో నాలుగో టెస్టు..

8 ఏళ్ల తర్వాత ఇంగ్లాండ్ జట్టులోకి లియామ్ డాసన్

ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్, భారత్ మధ్య జులై 23 నుంచి మాంచెస్టర్‌లో నాలుగో మ్యాచ్ ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్ కోసం ఇంగ్లాండ్ జట్టును ప్రకటించింది. చేతి వేలి గాయం కారణంగా సిరీస్‌లో మిగిలిన రెండు టెస్టులకు దూరమైన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో ఎడమ చేతివాటం స్పిన్నర్ లియామ్ డాసన్‌ను జట్టులోకి తీసుకుంది. అదే విధంగా సామ్ కుక్, జేమీ ఓవర్టన్ తిరిగి కౌంటీ క్రికెట్‌లో ఆడేందుకు జట్టు నుంచి రిలీజ్ చేసింది. 2017లో చివరి టెస్టు ఆడిన లియామ్ డాసన్.. ప్రస్తుతం జరుగుతున్న కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో హాంప్‌షైర్ తరఫున అదరగొడుతున్నాడు. ఈ క్రమంలో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించి ఎనిమిదేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి పునరాగమనం చేశాడు. ఇప్పటివరకు మూడే టెస్టులు ఆడిన 35 ఏళ్ల డాసన్ పేరుకు స్పిన్నరే అయినా బ్యాటింగ్‌లోనూ ప్రభావం చూపగలడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 212 మ్యాచ్‌లు ఆడి 10,731 పరుగులు చేశాడు. ఇందులో 18 సెంచరీలు, 56 అర్ధ సెంచరీలున్నాయి. నాలుగో టెస్టులో డాసన్ తుది జట్టులో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. లార్డ్స్ టెస్టులో మూడో రోజు ఆట సందర్భంగా జడేజా ఆడిన షాట్‌ను అందుకునే క్రమంలో బషీర్ ఎడమ చేతి వేలికి గాయమైంది. అనంతరం బషీర్ మైదానాన్ని వీడాడు. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన బషీర్ 9 బంతుల్లో రెండు పరుగులు చేశాడు. ఇక, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదో రోజు ఆట మధ్యలో బషీర్ బౌలింగ్‌కు దిగాడు. భారత్ ఆఖరి వికెట్‌గా సిరాజ్‌ను ఔట్ చేసి మ్యాచ్‌ను ముగించాడు.

కరుణ్ నాయర్‌పై వేటు తప్పదా?

కీలకమైన లార్డ్స్ టెస్ట్‌లో టీమ్ఇండియా విజయం ముంగిట బోల్తా పడింది. ఇంగ్లాండ్ చేతిలో 22 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. దీంతో అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో వెనకబడింది. ఇక సిరీస్‌లో మిగిలి ఉన్న రెండు మ్యాచ్‌లూ టీమ్ఇండియాకు కీలకం కానున్నాయి. సిరీస్ పోరులో నిలవాలంటే.. ముఖ్యంగా జులై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో తప్పక నెగ్గాల్సిందే. ఈ నేపథ్యంలో టీమ్‌కు భారంగా మారుతున్న కరుణ్ నాయర్‌పై వేటు పడే అవకాశాలున్నాయని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు ఓ అంచనాకు వస్తున్నారు. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత.. టీమ్ఇండియా తరఫున టెస్టుల్లో త్రిపుల్ సెంచరీ సాధించిన ఏకైక బ్యాటర్ కరుణ్‌నాయర్. డిసెంబర్ 19, 2016న ఇంగ్లాండ్‌పై అతడు ఈ ఫీట్‌ను సాధించాడు. ఈ ఇన్నింగ్స్ తర్వాత అతడు చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. అలా ఫామ్ కోల్పోయి టీమ్‌కు క్రమంగా దూరమయ్యాడు. అప్పటి నుంచి సెలెక్టర్లు అతణ్ని పరిగణనలోకే తీసుకోలేదు. తిరిగి దేశవాళీల్లో సత్తా చాటి.. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం.. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత టీమ్ఇండియాలోకి పునరాగమనం చేశాడు.

తప్పని తడ'బ్యాటు'!

కానీ రీఎంట్రీలో.. కరుణ్ నాయర్ తడబడుతున్నాడు. బ్యాటింగ్‌లో తనదైన ముద్ర వేయలేకపోతున్నాడు. ఇప్పటి వరకు జరిగిన మూడు టెస్టు మ్యాచుల్లోనూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ డకౌట్‌గా వెనుదిరిగాడు. రెండో ఇన్నింగ్స్‌లో 20 పరుగులకే పరిమితమయ్యాడు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 31, రెండో ఇన్నింగ్స్‌లో 26 రన్స్ మాత్రమే చేశాడు. కీలకమైన లార్డ్స్ టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 40, రెండో ఇన్నింగ్స్‌లో 14 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. ఇలా మొత్తంగా ఆరు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 131 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మూడు మ్యాచుల్లోనూ కనీసం ఒక్క హాఫ్‌సెంచరీ కూడా నమోదు చేయలేకపోయాడు.

ఏదైనా అద్భుతం జరిగి..

మాంచెస్టర్ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో కరుణ్ నాయర్‌ను పక్కనపెట్టి.. ఐపీఎల్ స్టార్.. సాయి సుదర్శన్‌ను ఆడించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఏదైనా అద్భుతం జరిగి కరుణ్ నాయర్‌కు నాలుగో టెస్ట్ మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం వస్తే మాత్రం.. అతడు కచ్చితంగా భారీ స్కోర్ కొడితేనే.. ఇకపై టీమ్‌లో కొనసాగే పరిస్థితి! ఏది ఏమైనా.. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వరించిన అవకాశాలను మాత్రం కరుణ్‌నాయర్ సరిగా అందిపుచ్చుకోలేకపోతున్నాడని టీమ్ఇండియా అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

చిన్నారుల ఆధార్ బయోమెట్రిక్ వివరాలు అప్‌డేట్ చేయండి

దిల్లీ: చిన్నారుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్‌కు సంబంధించి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక సూచన చేసింది. చిన్నారికి ఏడేళ్లు వచ్చినా బయోమెట్రిక్ వివరాలు అప్‌డేట్ చేయకపోయి ఉంటే ఆ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని తల్లిదండ్రులు/ సంరక్షకులకు సూచించింది. దగ్గర్లోని ఆధార్ సేవా కేంద్రం లేదా ఆధార్ సెంటర్‌లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొంది. స్కూల్ అడ్మిషన్, నగదు బదిలీ పథకాలు, స్కాలర్‌షిప్ వంటి ప్రయోజనాలు పొందాలంటే బయోమెట్రిక్ వివరాలు అప్‌డేట్‌గా ఉండడం ముఖ్యమని తెలిపింది. ఏడేళ్లు దాటినా బయోమెట్రిక్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే నిబంధనల ప్రకారం ఆధార్ నంబర్ డీయాక్టివేట్ అయ్యే అవకాశం ఉందని గుర్తుచేసింది. ఐదేళ్లలోపు చిన్నారులకు బాల ఆధార్ లేదా బ్లూ ఆధార్ జారీ చేస్తారు. ఫొటో, పేరు, పుట్టిన తేదీ, చిరునామా వివరాలతో ఈ గుర్తింపు కార్డును జారీ చేస్తుంటారు. ఆ సమయంలో ఫింగర్‌ప్రింట్ గానీ, ఐరిస్ బయోమెట్రిక్స్ గానీ సేకరించరు. నిబంధనల ప్రకారం ఐదేళ్లు దాటితే ఫింగర్‌ప్రింట్స్, ఐరిస్, ఫొటో అప్‌లోడ్ చేయడం తప్పనిసరి. దీన్ని ఫస్ట్ తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్‌గా పేర్కొంటారు. 5 నుంచి 7 ఏళ్ల మధ్య చిన్నారులకు ఈ వివరాలు అప్‌డేషన్‌కు ఎలాంటి రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదని ఉడాయ్ పేర్కొంది. ఏడేళ్లు దాటితే మాత్రం రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. ఏడేళ్లు వచ్చినా ఆధార్ బయోమెట్రిక్ వివరాలు అప్‌డేట్ చేయని వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు ఇప్పటికే ఉడాయ్ సందేశాలు పంపుతోంది.

ఈ ఎఫ్‌డీలపై ఎస్‌బీఐ వడ్డీ రేట్ల కోత..

బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించింది. 46 రోజుల నుంచి ఏడాది కంటే తక్కువ కాలపరిమితి కలిగిన ఎఫ్‌డీలపై 15 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. జులై 15 నుంచి కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చాయి. మిగిలిన కాలపరిమితులపై వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పూ చేయలేదు. ఎస్‌బీఐ వెబ్‌సైట్ ప్రకారం.. 46 నుంచి 179 రోజుల కాలపరిమితి గల ఎఫ్‌డీలపై 5.05 శాతం నుంచి 4.90 శాతం తగ్గించింది. 180 నుంచి 210 రోజుల మధ్య కాలపరిమితి గల ఎఫ్‌డీలపై వడ్డీని 5.80 నుంచి 5.65 శాతానికి తగ్గించింది. 211 రోజుల నుంచి ఏడాది కంటే తక్కువ కాలపరిమితి గల ఎఫ్‌డీలపై వడ్డీ రేటును 6.05 శాతం నుంచి 5.90 శాతానికి ఎస్‌బీఐ తగ్గించింది. సీనియర్ సిటిజన్లకు సాధారణ పౌరులతో పోలిస్తే ఆయా వడ్డీరేట్లపై 50 బేసిస్ పాయింట్లు అదనంగా లభిస్తుంది.

వడ్డీ రేట్ల సవరణ అనంతరం..

వివిధ కాలవ్యవధులకు కనిష్ఠంగా 3.05 శాతం, గరిష్ఠంగా 6.45 శాతం మధ్య (అమృత్ వృష్టి రేట్లు మినహా) వడ్డీని అందిస్తోంది. 7 రోజుల నుంచి పదేళ్ల మధ్య ఎఫ్‌డీ కాలపరిమితులకు వర్తిస్తుంది. అదే కాలపరిమితికి సీనియర్ సిటిజన్లకు 3.55 శాతం నుంచి 7.05 శాతం మధ్య వడ్డీ (ఎస్‌బీఐ వీకేర్‌తో సహా) పొందుతారు.

లాభాల్లో ముగిసిన సూచీలు

4 రోజుల వరుస నష్టాలకు బ్రేక్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠానికి చేరడం వంటి కారణాలు పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. దీంతో నాలుగు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఆటో ఇండెక్స్ ఒకటిన్నర శాతం మేర లాభపడగా.. ఫార్మా, హెల్త్ కేర్ సూచీలు ఒక శాతం మేర పెరిగాయి. సెన్సెక్స్ ఉదయం 82,233.16 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,253.46) స్వల్ప నష్టాల్లో ప్రారంభమయ్యాయి. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల బాట పట్టిన సూచీ.. ఇంట్రాడేలో 82,743.62 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 317.45 పాయింట్ల లాభంతో 82,570.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 113.50 పాయింట్ల లాభంతో 25,195.80 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు రాణించాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.99 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,374 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

భారత్‌లోకి టెస్లా ఎంట్రీ..

ఆనంద్ మహీంద్రా ఆసక్తికర పోస్టు

భారత మార్కెట్‌లోకి అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా ఎంట్రీ ఇచ్చింది. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా స్పందించారు. టెస్లాకు స్వాగతం పలికారు. గతంలో ఆ సంస్థ సీఈఓతో జరిగిన సంభాషణను షేర్ చేశారు. "భారత్‌కు స్వాగతం. అవకాశాలగని అయిన భారత్‌లో ఈ రాక కొత్త ఉత్సాహాన్ని నింపింది. పోటీ తత్వంతో మరిన్ని ఆవిష్కరణలు సాధ్యమవుతాయి. ఇంకా మనం చేయాల్సిన ప్రయాణం ఎంతోఉంది. ఛార్జింగ్ స్టేషన్లలో మనం కలుసుకుందాం" అని ఆనంద్ మహీంద్రా తన పోస్టులో రాసు కొచ్చారు. దీంతోపాటు 2017 నాటి పోస్టును రీషేర్ చేశారు. 2030 నాటికి ఎలక్ట్రిక్ వాహనాల్లోకి మారతామని భారత ప్రభుత్వం చేసిన ప్రతిజ్ఞ నేపథ్యంలో టెస్లాను భారత్‌కు తీసుకురావాలని అప్పుడు మస్క్‌ను మహీంద్రా ఆహ్వానించారు. మార్కెట్‌లో ప్రత్యామ్నాయం ఉండాలనే అర్థం వచ్చేలా ఎక్స్‌లో రాసుకొచ్చారు. గుడ్ పాయింట్ అని అప్పుడు దానికి మస్క్ బదులిచ్చారు. కాగా.. మరో సందర్భంలో టెస్లా మార్కెట్‌లోకి వస్తే ఎదురయ్యే పోటీని ఎలా ఎదుర్కొంటారని మహీంద్రాకు ప్రశ్న ఎదురుకా గా.. దానికి ఆయన ఆసక్తికర సమాధానం ఇచ్చిన సంగతి తెలిసిందే. 1991లో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన తర్వాత కూడా తమకు ఇలాంటి ప్రశ్నలే ఎదురయ్యాయని పేర్కొన్నారు. అప్పుడు మార్కెట్‌లోకి వచ్చిన దేశీయ, విదేశీ కంపెనీలైన టాటా, సుజుకీ వంటి ఎన్నో కంపెనీలతో పోటీని తట్టుకొని నిలబడ్డామన్నారు. తమ ఉత్పత్తులపై ఉన్న నమ్మకమే దీనికి కారణమని.. టెస్లా మార్కెట్‌లోకి వచ్చినా తమ సంస్థ ఇదే విధంగా ముందుకు వెళ్తుందని అన్నారు. దేశ ప్రజలు, వినియోగదారులు ఇస్తున్న ప్రోత్సాహంతో పోటీకి తగ్గట్టు తమను తాము మార్చుకుంటా మన్నారు. ఇదిలాఉంటే.. మహారాష్ట్ర రాజధాని ముంబయిలో టెస్లా తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. తొలుత ఈవీలను టెస్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ధర రూ.61.07 లక్షలుగా (ఆన్‌రోడ్) నిర్ణయించింది. లాంగ్-రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది.

గూగుల్ స్టూడెంట్ ఆఫర్..

ఏడాది పాటు గూగుల్ ఏఐ ప్రో ఫ్రీ

భారతీయ విద్యార్థులకు గూగుల్ గుడ్‌న్యూస్ చెప్పింది. గూగుల్ అడ్వాన్స్‌డ్ ఏఐ టూల్స్‌ను ఏడాది పాటు ఉచితంగా వినియోగించుకునే అవకాశం కల్పిస్తోంది. జెమినీ ఫర్ స్టూడెంట్స్ పేరిట ఈ ఆఫర్‌ను తీసుకొచ్చింది. 18 ఏళ్లు, అంతకు పైబడిన విద్యార్థులు ఏడాది ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను పొందొచ్చు. ఈ కాలంలో 2 టీబీ క్లౌడ్ స్టోరేజీ కూడా ఉచితంగా లభిస్తుంది. జెమినీ సేవలను ఉపయోగించుకోవడానికి విద్యార్థులు ముందుగా గూగుల్ ఆఫర్ పేజీ ద్వారా నమోదు చేసుకోవాలి. దీనికి సెప్టెంబర్ 15 చివరి తేదీగా సంస్థ నిర్ణయించింది. ఒకసారి నమోదు చేసుకున్న తర్వాత గూగుల్‌లో పవర్‌ఫుల్ ఏఐ మోడల్ అయిన జెమినీ 2.5 ప్రోను ఉపయోగించుకోవచ్చు. ఈ ప్లాన్‌లో చదువుకోడానికి, రైటింగ్, రీసెర్చ్, ఉద్యోగానికి సంబంధించి కావాల్సిన టూల్స్ ఉన్నాయి. పరీక్షలు, హోంవర్కులు, వ్యాసరచన, కోడింగ్, ఇంటర్వ్యూలకు సంబంధించి అన్‌లిమిటెడ్ అకడమిక్ సపోర్ట్ ఉపయోగపడుతుంది. నోట్‌బుక్ఎల్ఎంతో స్టడీ నోట్స్‌ను తయారుచేసుకోవచ్చు. జెమినీ లైవ్ టూల్‌తో రియల్-టైమ్ సంభాషణకు ఉపయోగపడుతుంది. ప్రజెంటేషన్లు, ప్రాజెక్ట్‌ల కోసం గూగుల్ ఏఐ ఆధారిత వీడియో క్రియేటర్ టూల్ వియో3ని కూడా ఈ ప్లాన్‌లో భాగంగా ఉచితంగా వినియోగించుకోవచ్చు. డీప్ రీసెర్చ్ టూల్‌తో మనకి కావాల్సిన సమాచారాన్ని లోతుగా అధ్యయనం చేయొచ్చు. ఈ జెమినీ అడ్వాన్స్‌డ్ ప్లాన్‌ను కొనుగోలు చేయాలంటే రూ.19,050 ఖర్చవుతుంది. స్టడీస్ కోసం, భవిష్యత్ ప్రణాళికకు ఎక్కువ మంది విద్యార్థులు ఏఐ టూల్స్‌ను వినియోగిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ తెలిపింది. విద్య, ఉద్యోగ రంగాల్లో ఏఐ పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో.. టెక్ కంపెనీలు దీనిలో భాగమవ్వడానికి ప్రయత్నిస్తున్నాయని పేర్కొంది. ఈ ఆఫర్ ఎంత మంది వినియోగించుకోవచ్చనే దానిపై గూగుల్ ఎలాంటి పరిమితీ విధించలేదు. అసైన్‌మెంట్లు పూర్తి చేయడంలో, రెజ్యూమె తయారు చేయడంలో విద్యార్థులకు గూగుల్ డిజిటల్ స్నేహితుడిగా ఉంటుందని కంపెనీ పేర్కొంది.

విమానాశ్రయాల సమీపంలో ఇళ్లకు యమ గిరాకీ

నాలుగేళ్లలో ధరలు 70-120% పెరిగాయ్

దిల్లీ: హైదరాబాద్, బెంగళూరు, నవీ ముంబయి, గ్రేటర్ నోయిడాలలో ప్రస్తుత, రాబోయే విమానాశ్రయాల సమీపంలోని నివాస సముదాయాల్లో ఇళ్ల ధరలు గత నాలుగేళ్లలో 70-120% పెరిగాయని స్క్వేర్ యార్డ్స్ పేర్కొంది. 'ఒక నగరంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే, విమానాశ్రయాలకు సులువుగా చేరేందుకు వీలుగా ఉన్న స్థిరాస్తి ప్రాజెక్టుల ధరలు మరింత వేగంగా పెరుగుతున్నాయ'ని ఆ సంస్థ తాజా నివేదికలో పేర్కొంది. దీని ప్రకారం.. దక్షిణ హైదరాబాద్, యమున హైవే, పన్వేల్ రీజియన్, నార్త్ బెంగళూరులలో విమానాశ్రయాలకు సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లలో ఫ్లాట్ల ధరలు 2020-21 నుంచి 2024-25 మధ్య 69-90% పెరిగాయి. నివాస ప్లాట్ల ధరలు ఈ కారిడార్లలో 84-118% దూసుకెళ్లాయి. పై నగరాల్లోని ఇతర ప్రాంతాల్లో చూస్తే సగటున ఫ్లాట్ ధరల వృద్ధి 45-79%, నివాస ప్లాట్ల ధరల్లో పెరుగుదల 45-93 శాతమే ఉంది. కనెక్టివిటీ, నియామక హబ్‌లు, భారీ స్థాయి మౌలిక వసతుల పెట్టుబడులతో హైదరాబాద్, దిల్లీ, ముంబయి, బెంగళూరులలో నివాస గృహాల విపణిలో వృద్ధి కనిపిస్తోంది. విమానాశ్రయాలకు దగ్గరగా ఉన్న ప్రాజెక్టుల్లో మరింత వృద్ధి ఉంటోంది. యమున ఎక్స్‌ప్రెస్‌వే వద్ద సగటున ఫ్లాట్ ధర చదరపు అడుగుకు రూ.7000-9000 వరకు ఉంది. నాలుగేళ్ల క్రితంతో పోలిస్తే 90% ధర పెరిగింది.

'సత్యం' మూవీ వద్దన్నారు

ఆసక్తికర విషయం చెప్పిన జెనీలియా

రీఎంట్రీలో ఒకేసారి తనకు 500 సినిమాలు చేసేయాలని లేదని, నిడివి తక్కువ ఉన్నా, ప్రభావవంతమైన పాత్రలే చేస్తానని అంటున్నారు జెనీలియా. 'బొమ్మరిల్లు' హాసినిగా తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఆమె, బాలీవుడ్ నటుడు రితేశ్ దేశ్‌ముఖ్‌తో వివాహం తర్వాత సినిమాలకు విరామం ఇచ్చారు. 2012 తర్వాత తెలుగులో ఒక్క మూవీ చేయలేదు. ఇప్పుడు కిరీటి హీరోగా రాధాకృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'జూనియర్'. శ్రీలీల కథానాయిక. ఇందులో జెనీలియా కీలక పాత్ర పోషించారు. జులై 18న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

వైవిధ్యమైన పాత్రలే చేస్తా..

"దాదాపు 13ఏళ్ల తర్వాత దక్షిణాది చిత్రంలో నటిస్తున్నా. మూడేళ్ల కిందట ఈ సినిమా కథ విన్నా. అప్పటికి నేను నటించాలా? వద్దా? అన్న నిర్ణయం తీసుకోలేదు. ఎందుకంటే, నా పిల్లల ఆలనాపాలనా చూసుకుంటున్నా. దర్శకుడు కథ చెప్పిన విధానం నాకు బాగా నచ్చింది. గతంలో చేయని పాత్రలే చేయాలనుకున్నా. అందుకే ఈ సినిమా చేయడానికి ఒప్పుకొన్నా. మంచి బృందంతో కలిసి పనిచేసిన అనుభూతి కలిగింది. కిరీటి ఫస్ట్ మూవీ అయినా, చాలా చక్కగా చేశాడు. తనపై తనకు నమ్మకం ఉంది. డ్యాన్స్, యాక్టింగ్, ఫైట్స్ కోసం చాలా కష్టపడ్డాడు."

గంభీరంగా ఉంటుంది..

"జూనియర్'లో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. బాస్‌గా గంభీరమైన పాత్రలో కనిపిస్తా. ఇంతకు ముందు చేయని నటులతో కలిసి నటించాలని ఉంది. అదే సమయంలో ప్రయోగాత్మకంగా ఏ పాత్ర చేయడానికైనా సిద్ధమే. ఇప్పటికిప్పుడే వరుసగా సినిమాలు చేయాలన్న ఆలోచన లేదు. మంచి పాత్రలు వస్తే తప్పకుండా చేస్తా. కొన్ని పాత్రలు ప్రేక్షకులు ఎప్పటికీ మర్చిపోరు, చేసేది చిన్న పాత్ర అయినా గుర్తుండిపోతుంది. తెరపై ఎంతసేపు కనిపించామన్నది ముఖ్యం కాదు. మనం చేసిన పాత్ర ఎంత ప్రభావం చూపించిందన్నదే ముఖ్యం. 'జూనియర్' మంచి ఎంటర్‌టైనర్. ఇందులో తండ్రీ కొడుకుల సెంటిమెంట్ ఉంటుంది."

నాకు ఆ అభిమానం దక్కింది..

"సాధారణంగా హీరోయిన్స్‌కు పెద్దగా అభిమానులు ఉండరు. కానీ, 'హాసిని' పాత్రతో నాకు ఎంతో మంది అభిమానులయ్యారు. భవిష్యత్‌లో తెలుగులోనూ సినిమాలు చేయాలని ఉంది. కెరీర్‌లో బిజీగా ఉండగానే పెళ్లి చేసుకున్నా. ఎందుకంటే జీవితం కూడా ముఖ్యమే కదా! తెలుగులో నన్ను జెనీలియా అని ఎవరూ పిలవరు. హాసిని అనే పిలుస్తారు. అంతలా ఆ పాత్ర చేరువైంది. 'బొమ్మరిల్లు2' ఉంటుందేమో చూడాలి. ఒక అమ్మాయికి హాసినిలాంటి పాత్ర చేయడం చాలా కష్టం"

సమంత బాగా చేసింది..

"మజిలీ' రీమేక్ 'వేద్'లో నటించడం చాలా సంతోషంగా ఉంది. తెలుగులో సమంత బాగా చేసింది. చాలా అందమైన చిత్రం. మా సొంత ప్రొడక్షన్ హౌస్‌లో చేశాం. మరాఠీలో బాగా ఆడింది. చిన్నప్పటి నుంచి నటిని కావాలనుకోవడం నా కల. అనుకున్నట్లుగానే అయ్యాను. ప్రత్యేకంగా డ్రీమ్‌రోల్స్ అంటూ ఏమీ లేవు. శంకర్ సర్ 'బాయ్స్'.. రాజమౌళిగారి 'సై' దిల్‌రాజు-భాస్కర్ కాంబో 'బొమ్మరిల్లు' ప్రేక్షకులకు నన్ను మరింత దగ్గర చేశాయి"

ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా..

"కోట శ్రీనివాసరావు నటనకు నిలయంలాంటి వారు. 'బొమ్మరిల్లు' చేసే సమయంలో నటనకు సంబంధించి ఎన్నో విషయాలు ఆయన ద్వారా తెలుసుకున్నా. కోట శ్రీనివాసరావు, ప్రకాశ్‌రాజ్‌లాంటి వారితో నటించడం నా అదృష్టం. ఇప్పుడు ఆ సినిమాలు చూస్తుంటే, 'ఇంత పెద్ద నటులతోనా నేను చేసింది' అనిపిస్తుంది. ఇక 'ఆర్ఆర్ఆర్' చూసినప్పుడు ఈ అబ్బాయితోనా నేను 'ఆరెంజ్' చేసింది అనుకున్నా. ఎన్టీఆర్ అద్భుతమైన నటుడు. మూడు పేజీల డైలాగ్ ఉన్నా, అలా చెప్పేస్తారు. అలాగే అల్లు అర్జున్‌లో మంచి ఎనర్జీ ఉంటుంది"

'సత్యం' వద్దన్నారు..

"నువ్వే కావాలి' రీమేక్ 'తుజే మేరీ కసమ్'తో హిందీలో ఎంట్రీ ఇచ్చా. ఆ తర్వాత తమిళ్‌లో 'బాయ్స్' చేశా. తెలుగులో 'సత్యం' చేశాను. అన్నీ మంచి పేరు తెచ్చి పెట్టాయి. 'సత్యం' ఒప్పుకొన్న తర్వాత 'ఆ సినిమా చేయొద్ద'ని చాలా మంది సలహా ఇచ్చారు. ఎందుకంటే 'బాయ్స్'లో చేసిన యూత్‌ఫుల్ పాత్రలే చేయాలని సలహా ఇచ్చారు. కానీ, నా హృదయం చెప్పిన మాట విని ఒప్పుకొన్నా. ఆ సినిమా మంచి హిట్ అయింది. ఎవరైనా వచ్చి సినిమా కథ చెబితే, అది అర్థవంతంగా అనిపిస్తే చేసేయాలి. ప్రేక్షకులే మనల్ని గుర్తిస్తారు. తెరపై మన పని మాట్లాడుతుంది" అని జెనీలియా చెప్పారు.

భారీ స్థాయిలో ఎన్టీఆర్-త్రివిక్రమ్ సినిమా

అప్‌డేట్ ఇచ్చిన నాగవంశీ

ఎన్టీఆర్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ పౌరాణిక చిత్రం రానున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాపై నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అలాగే 'వార్2'లో ఎన్టీఆర్ పాత్ర గురించి కూడా పంచుకున్నారు. హృతిక్ రోషన్- ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కిన 'వార్ 2' ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా నాగవంశీ ఇంటర్వ్యూ ఇచ్చారు. "వార్ 2లో ఎన్టీఆర్ పరిచయ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలుస్తుంది. అది తారక్- హృతిక్‌ల ఫైటింగ్ సీన్. ఆ ఒక్క సీన్ చూసే నేను ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఇద్దరు స్టార్ హీరోలు హోరాహోరీగా తలపడితే ఎలా ఉంటుందో మీ ఊహకే వదిలేస్తున్నాను. ఈ ఇద్దరూ సినిమా అంతా కనిపిస్తారు. ఎన్టీఆర్ కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే కనిపిస్తారనేది రూమర్స్ మాత్రమే. ఇద్దరికీ సమానమైన నిడివి ఉంది" అని నాగవంశీ చెప్పారు. "త్రివిక్రమ్- ఎన్టీఆర్ సినిమా ప్రకటించడానికి భారీ స్థాయిలో ప్లాన్ చేశాం. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా తీస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌ను రాముడిగా, కృష్ణుడిగా చూశాం. ఇప్పుడు తారక్‌ను నేను అలా చూపించనున్నాను. 'రామాయణ'ను ప్రకటించిన తర్వాత దేశమంతా దాని గురించి మాట్లాడుకుంది. దానికంటే భారీగా మా సినిమాను ప్రకటించాలని కొన్ని రోజులు ఆపాం. ఇప్పుడు ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో దీన్ని ప్రారంభించాలని అనుకుంటున్నాం. త్రివిక్రమ్-వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాత దీని పనులు మొదలవుతాయి" అని చెప్పారు. ఇక విజయ్ దేవరకొండను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తారో కూడా తెలియదని నాగవంశీ అన్నారు. ఆయన ప్రస్తుతం తన సినిమాలు ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేకపోతున్నాయని బాధ పడుతున్నట్లు చెప్పారు. ఆయన ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.

చిత్ర పరిశ్రమపై సెటైరికల్ మూవీ ఫంకీ



విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఫంకీ' సినిమా గురించి కీలక విషయాలను వెల్లడించారు నిర్మాత నాగవంశీ. ఈ సినిమా చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుందని ఇందులో విశ్వక్ దర్శకుడి పాత్రలో కనిపించబోతున్నారని విశ్వక్ తెలిపాడు. జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాలో తమిళ నటి కాయదు లోహర్ కథానాయికగా నటిస్తుండగా.. ప్రస్తుతం ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నామని నాగవంశీ తెలిపాడు. ఫంకీలో ఇప్పటివరకు వచ్చిన అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని నాగవంశీ అన్నారు. ఈ సినిమా విశ్వక్ సేన్ కెరీర్‌కు, అలాగే దర్శకుడు కేవీ అనుదీప్‌కు చాలా ముఖ్యమైన చిత్రంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

అందుకే రూమర్స్‌ను పట్టించుకోకూడదు

నిధి అగర్వాల్

అగ్ర కథానాయకులతో కలిసి సందడి చేయడానికి సిద్ధమయ్యారు నటి నిధి అగర్వాల్. పవన్‌తో 'హరిహర వీరమల్లు', ప్రభాస్‌తో 'ది రాజాసాబ్'తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనున్నారు. హరిహర వీరమల్లు జులై 24న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా నిధి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తెలుగు ప్రేక్షకులంటే తనకెంతో ఇష్టమని తెలిపారు. తెలుగు సినిమాల్లో నటించే అవకాశం రావడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. "హరిహర వీరమల్లు సినిమా ఓ విజువల్ వండర్‌లా ఉంటుంది. ఏఎం రత్నం ఎక్కడా రాజీ పడకుండా దీన్ని నిర్మించారు. ఆయన ఈ సినిమా విజయంపై ఎంతో ధీమాగా ఉన్నారు. నేను ట్రైలర్ ఎన్నిసార్లు చూశానో లెక్కేలేదు. ఈ సినిమా ప్రారంభంలో ఎన్నో రూమర్స్ వచ్చాయి. ట్రైలర్ రిలీజ్ అయ్యాక వాటన్నిటికీ చెక్ పడింది. మనం ఓ పనిచేస్తున్నప్పుడు ఎన్నో కామెంట్స్ వినిపిస్తాయి. వాటిని పట్టించుకోకుండా మన పని మనం చేయాలి. మొదట బాలేదు అన్న ప్రేక్షకులే వెంటనే చాలా బాగుంది అని అంటారు. చాలా బాగా నటించారు అని కామెంట్ చేస్తారు. అందుకే రూమర్స్‌ను పట్టించుకోకుండా మన పని శ్రద్ధగా చేస్తూ ఉండాలి" "హరిహర వీరమల్లు కోసం పవన్ ఎంతో కష్టపడ్డారు. దీనికోసం వర్క్‌షాప్‌లు చేశారు. సినిమాలో ప్రతి విభాగంలోనూ ఆయన భాగమయ్యారు. డైలాగ్స్, పాటలు, యాక్షన్ సన్నివేశాలు అన్నిటికీ సలహాలిచ్చారు. ఎన్నికల ముందు దీన్ని ప్రారంభించారు. డిప్యూటీ సీఎం అయ్యాక దీన్నే మొదట పూర్తి చేశారు. 5 ఏళ్ల కాలంలో ఆయనలో ఎలాంటి మార్పు రాలేదు. విజయవాడలో షూటింగ్ చేసినన్ని రోజులు విరామ సమయంలో ఒకవైపు మీటింగ్‌లో పాల్గొంటూనే చిత్రీకరణకు వచ్చేవారు. 'హరిహర వీరమల్లు' పార్ట్-2 కూడా 20 నిమిషాల షూటింగ్ పూర్తి చేశాం. మొదటి పార్ట్ విడుదలైన తర్వాత దాన్ని తిరిగి ప్రారంభిస్తాం" అని నిధి అగర్వాల్ తెలిపారు.

రామాయణ బడ్జెట్ నాలువేల కోట్లు

సంచలన వివరాలు వెల్లడించిన నిర్మాత

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారీ రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. తాజాగా దీని బడ్జెట్‌ను నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏకంగా రూ.4000 కోట్లతో దీన్ని నిర్మించనున్నట్లు- చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో భారతీయ సినిమాలు తెరకెక్కలేదన్న నమిత్ 'రామాయణ' చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందన్నారు. మేం ఈ సినిమా కోసం నిధులు సమకూర్చుకుంటున్నాం. ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోవాలని అనుకోవడం లేదు. ఏడు సంవత్సరాల క్రితమే మేం దీని పనులు ప్రారంభించాం. కొవిడ్ తర్వాత దీన్ని ప్రారంభించినప్పుడు ప్రజలు నన్ను పిచ్చివాడిని అనుకున్నారు. ఏ భారతీయ సినిమా కూడా 'రామాయణ' దరిదాపుల్లోకి రాలేదు. రెండు భాగాలు రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నాం. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత తెలిపారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా బడ్జెట్‌పై ఎన్నో ఊహాగానాలు



వచ్చాయి. రూ.835 కోట్లతో రానుందని టాక్ వినిపించింది. తర్వాత రూ.1600 కోట్లని.. మొదటిభాగం రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు వాటన్నిటికీ చెక్ పెడుతూ నిర్మాతే అధికారికంగా దీని బడ్జెట్‌ను రివీల్ చేయడం వైరల్‌గా మారింది. ఇక ఇందులో ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.

RNI NO : TELTEL/2023/89146 Email: shenarthimedia@gmail.com. Phone No: 9391343644. Web: shenarthimedia.in, Epaper:epaper.shenarthimedia.in